


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 13 డిసెంబర్ 2025

పేజీలు - 08


అభివృద్ధి పథకాల అమలుకు రూ.7.50 కోట్లు మంజూరుకు

## నీతి ఆయోగ్ ఆమోదం

**అభివృద్ధి పథకాలను నీతి ఆయోగ్ ఉన్నతాధికారులకు వివరించిన కడప జిల్లా కలెక్టర్**

**కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిని అభినందించిన నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి ఆనంద శేఖర్**



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న స్టార్ట్ అప్ కడప, స్మార్ట్ కిచెన్,ఆర్గానిక్ మార్కెటింగ్,అంగన్వాడీ లలో మౌలిక వసతుల కల్పన,పారిశుధ్య నిర్వహణ కు చేస్తున్న కార్యక్రమాల ప్రగతి ని నీతి ఆయోగ్ ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సవివరంగా వివరించారు. శుక్రవారం న్యూఢిల్లీ లో నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి ఆనంద్ శేఖర్ గారితో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశమై వైయస్సార్ కడప జిల్లా అభివృద్ధిలో భాగంగా అమలు చేస్తున్న స్టార్ట్ అప్ కడప,స్మార్ట్ కిచెన్,ఆర్గానిక్ మార్కెటింగ్, అంగన్వాడీ లలో మౌలిక వసతుల కల్పన,పారిశుధ్య నిర్వహణకు చేస్తున్న కార్యక్రమాల ప్రగతి ని మరియు ఇతర పథకాల వివరాలను వాటి ప్రగతిని నీతి ఆయోగ్ ఉన్నతాధికారులకు సవివరంగా జిల్లా కలెక్టర్ వివరించారు.. ఈ సందర్భం గా జిల్లా లో వినూత్నంగా అమలవుతున్న పథకాల అమలు నిమిత్తం రూ. 7.50 కోట్లు మంజూరుకు చేసేందుకు నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు.. జిల్లా ను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు అభినందించారు..

## ఎర్రబెల్లి చెరువుకు శాశ్వత జలకళ

4లో

నన్ను తొక్కలని చూస్తే...

# నేనేంటో చూపిస్తా..!

### ఫ్లెక్సీల కలకలంపై మేయర్ పాక రియాక్షన్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** సాధారణ వ్యక్తి నుంచి మేయర్ గా ఎన్నికైన తన ఎదుగుదలను చూసి రాజకీయంగా తొక్కాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కడప నగరపాలక సంస్థ మేయర్ పాక సురేష్ హెచ్చరించారు. తన ప్రతిష్టను దిగజార్చుచేందుకు కొంతమంది నగరంలో వ్యతిరేక పోస్టర్లు వేసి వారి ఆక్రోశాన్ని వెళ్లగక్కారని పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు చేయడం సహజమని, వ్యక్తిగత విషయాలు ఫ్లెక్సీల రూపంలో వేయడం సరికాదని హితవుపలికారు. మేయర్ పదవి మూడు నెలల కాలం వరకే ఉంటుందని, తరువాత ఎన్నికలు వస్తాయని అంతవరకు తనకు సహకరించాలని కోరారు. మాజీ మేయర్ సురేష్ బాబు అనివార్య కారణాలతో పదవి నుంచి తొలగిపోయారని అన్నారు. దీంతో ఎన్నిక అనివార్యమైందని తెలిపారు. వైకాపా కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, టీటీడీ మాజీ సభ్యులు మా సీమ బాబు కార్పొరేటర్లతో చర్చించి నన్ను మేయర్ అభ్యర్థిగా చేశారని అంతేగాని మరి ఎవరిదో లాక్కున్న పదవి అయితే కాదని చెప్పారు. సమర్థవంతంగా పనిచేయగలడనే విశ్వాసంతో పార్టీ నాయకులు నన్ను మేయర్ గా కూర్చోబెట్టారన్నారు. వ్యక్తిగత ఆరోపణలు ఫ్లెక్సీ ల రూపంలో కాకుండా, సలహాలు ఇవ్వాలని కోరారు. మొదటిసారి ఫ్లెక్సీ వేయడంతో స్పందించాలా కాబట్టి భవిష్యత్తులో ఇలాంటి వాటిపై ఇక స్పందించనని స్పష్టం చేశారు. మా అమ్మ పేరుతో లక్షకు పైగా కార్పొరేషన్ కు పన్ను కట్టాల్సిన విషయం వాస్తవమని పేర్కొన్నారు. ఈ పన్ను కట్టకపోవడానికి కారణం అధికారుల తీరని తెలిపారు. ఏడిపి సర్వే పేరుతో 20వేల మందికి పన్ను ఒక్కసారిగా పెంచేశారని చెప్పారు. ఈ పెంచిన పన్ను ఎవరు కట్టవద్దని గతంలో కార్పొరేటర్లుగా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశామని పేర్కొన్నారు.

నేర నివారణలో సిసి కెమెరాల

## పాత్ర కీలకం

**డిఐజీ కోయ ప్రవీణ్**



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నేర నివారణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని డీఐజీ కోయ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ రీఓపెనింగ్‌ను కర్నూల్ రేంజ్ డీఐజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ..మిగతా 2పేజీలో

కడప నగర శివారులలో

## దారుణ హత్య



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ జైల్ వద్ద ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన వల్లెపు వెంకటయ్య(27) అనే వ్యక్తిని కాలనీ ఎదురుగా ఉన్న నిర్మానుష ప్రాంతంలో దారుణంగా హత్య చేసి చంపారు. సమాచారం తెలుసుకున్న రిమ్స్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని మృతిదేహాన్ని పరిశీలించారు. రక్తపు మడుగులో పడి ఉన్న స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వార్డును పిలిపించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బంధువులను, స్నేహితులను,విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పేద ప్రజల సమస్యల పరిష్కారమే

## టిడిపి లక్ష్యం

**బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ రితీష్ రెడ్డి**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సమస్య తక్షణ పరిష్కారాలు బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితిష్ రెడ్డి తెలిపారు గత ప్రభుత్వంలో ఇబ్బందులకు గురై సమస్యల పరిష్కారం కానివి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు శుక్రవారం బద్వేల్ తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎరువుల దుకాణాలను తనఖీ

**ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలి**

**ఏడిఏ నరసింహారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు లోని రసాయనిక ఎరువుల దుకాణాలను శుక్రవారం కమలాపురం ఏడిఏ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఎరువులను విక్రయించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు, విత్తనాలను, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రసాయనిక ఎరువులను, విత్తనాలను విక్రయించాలని, ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మండలంలోని చింతకుంట, దువ్వూరు, కానగూడూరు గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

### యువసేవాతత్పరుడు దుష్యంత్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: స్థానిక పులివెందుల బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్ మనోహర్ రెడ్డి ఇంటి ఆవరణంలో స్నేహశీలి, కార్యదక్షుడు, ప్రజానాయకుడిగా, జగనన్న అడుగుజాడల్లో నడుస్తున్న నిస్వార్థ ప్రజాసేవకుడు చవ్వా దుష్యంత్ రెడ్డిని ప్రజలందరూ పెద్ద మనసుతో ఆశీర్వదించాలని, ఆయన ప్రజాసమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వైయస్ఆర్సీపీ సీనియర్ నేత వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు. వైయస్సార్సీపి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ తదితరులు దుష్యంత్ జన్మదిన కేక్ కట్ చేసి, కార్యకర్తలకు, దివ్యాంగులకు వారు అందించారు. అనంతరం లింగాల మండల వైఎస్ఆర్సిపి నాయకుడు అంబకపల్లె క్రిష్టిపాటి గంగిరెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులు 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, అవయవాలులేని వికలాంగులకు చేయూతనిచ్చిన క్రిష్టిపాటి గంగిరెడ్డిని వైయస్ మనోహర్ రెడ్డి ఇతర నాయకులు అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, లింగాల మండల నాయకులు అంబకపల్లి బాబురెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, భాకరాపురం రాజా, లక్ష్మీప్రసన్న, చంద్రమౌళి, నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, చాగలేటి భాస్కర్, బ్యాటరీ ప్రసాద్, వాల్మీకి బాలుడు, కనక, శ్రీరాములు, సంపత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేర నివారణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

సీసీ కెమెరాల పర్యవేక్షణ ఎలా జరుగుతుందన్న విషయాన్ని డిఎస్పి పూతి భావన, ఎస్పీ విశ్వనాథ్ కు డిఐజీ వివరించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ కు అనుసంధానంగా ఉన్న బ్లూ కోర్టు సిబ్బందికి 8 ద్విచక్ర వాహనాలను , డ్రస్సు, హెల్మెట్లను డీఐజీ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నేర నివారణ లో సిసి కెమెరాల పాత్ర కీలకమని, దాతల సహకారంతో రాయలసీమలో ప్రముఖ వ్యాపార కేంద్రమైన ప్రొద్దుటూరు పట్టణంలో 123 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ఓపెనింగ్ చేయడం సంతోషించదగ్గ విషయమని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వీటిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన డిఎస్పి, టూ టౌన్ సీఐ సదాశివయ్య లను అభినందించారు. నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రకాష్ రావు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అల్లాడుపల్లి దేవాలాలులో వైస్సార్సీపీ రచ్చబండ కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డి



చాపాడు మేజర్ న్యూస్ : శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు చాపాడు మండలం, అల్లాడుపల్లె దేవళాలు లోని, శ్రీ లక్ష్మీ చెన్న కేశవ కళ్యాణ మండపంలో మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుతుందని తెలిపారు. కావున చాపాడు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యకామాన్ని విజయవంతం చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోరారు.

# పేద ప్రజల సమస్యల పరిష్కారమే టిడిపి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుండి నేరుగా ఆయన వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రజా దర్బార్ ముఖ్య పాత్ర పోషిస్తోంది అని. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకులకు తెలియజేసే అవకాశం పొందుతున్నారు అని, సమస్యలు వేగంగా పరిష్కారం అవుతుండటం పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బొజ్జ రోషన్న గారు, పలువురు నాయకులు, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స ద్వారానే క్షయ వ్యాధి నయం

### పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.కాళహస్తీశ్వర రెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** క్షయ వ్యాధికి అత్యధునిక చికిత్స అందుబాటులో ఉందని.. ధైర్యంగా ముందుకు వచ్చి అవసరమైన చికిత్స ఉచితంగా పొందాలని పాయసంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. కాళహస్తీశ్వర రెడ్డి అన్నారు. భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో,పెయిడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో కమలాపురం మండలంలోని నల్లింగాయ పల్లి పాత సచివాలయంలో 100 రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా అవగాహన ప్రచారం నిర్వహించారు.స్థానికులకు ఉచిత వైద్య శిబిరం తో పాటు ఉచితంగా గళ్ళ,రక్త పరీక్షలు నిర్వహించారు. శిబిరం వద్దకు రాలేని వారికి.. ఇళ్ల వద్దకే వైద్య సిబ్బంది వెళ్లి గల రక్త నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటూ వ్యాధి అని తెలిపారు. భారతి సిమెంట్ సీఎస్ఆర్ వింగ్ డి.మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం క్షయవ్యాధి సోకిందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనుమానం ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గళ్ళ పరీక్ష ,ఎక్స్ రే తీయించుకోవాలని సూచించారు. భారతి సిమెంట్ సి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో, పెయిడ్ సంస్థ వారు టీబీ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.196 మంది స్క్రీనింగ్ పరీక్షలకు హాజరు కాగా 88 మందికి గళ్ళ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సునీల్,రాణి,సిహెచ్ఓలు మనోజ్, పి. హెచ్.ఎన్. మమత, ఏఎన్ఎం వెన్నెల, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, మరియమ్మ,పెయిడ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల కన్వీనర్ అజ్జుగుట్ట భాస్కర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డిలో అన్నారు. శుక్రవారం పులివెందుల మండల పరిధిలోని ఎరిపల్లె గ్రామంలో గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కమిటీల నుంచి పార్టీని బలోపితం చేసే విధంగా కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే విధంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత గ్రామ సచివాలయ వ్యవస్థను మూసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వర్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి రామ మల్లేశ్వర్ రెడ్డి వెంకట్రామిరెడ్డి. శ్రీనాథ్ రెడ్డి మహేష్ లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ రెడ్డి బాబు గోపాల్ రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ -9 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం న్యూ ఆర్ట్స్ అండ్ కామర్స్ భవనం చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ళ మొక్కలు తొలగించారు, ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, వేస్ట్ మెటీరియల్స్ ని సేకరించారు. భవనాల చుట్టూ ఉన్న రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సి.నారాయణ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# గ్రామస్థాయి కమిటీలు పార్టీకి వెన్నెముక లాంటివి

### మాజీ ప్రభుత్వ సలహాదారులు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డిపల్లి మరియు నాగలకుంట్ల పంచాయతీలకు సంబంధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్ జగదీశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో జరపాలని ఆదేశించినట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కార్యకర్తలకు, నాయకులకు సరైన గుర్తింపు లేదని వారు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని అది తెలుసుకున్న జగనన్న ఇప్పుడు కార్యకర్తలను నాయకులకు ప్రత్యేకమైన గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున పార్టీకి అంకితభావంతో పనిచేయాలని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు గౌరవం మరియు అన్ని విధాల సహకారం అందిస్తామని జగనన్న చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేక పోయిందని తెలిపారు. రైతులకు సంబంధించి పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు లేవని ఎరువుల కొరత ఏర్పడిందని. పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు అప్పుల పాలవుతున్నారని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. గత జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా



కేంద్రాల ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ. ఉచిత పంటల బీమా సౌకర్యం ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ద్వారా పేదలకు సరైనటువంటి వైద్యం అందదని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో పని చేయగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.మెడికల్ చదువుకోవాలన్న పేద విద్యార్థినీ విద్యార్థులకు ప్రైవేట్ పరం చేస్తే చదువుకునే అవకాశం కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల్ రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ బాలిరెడ్డి, చిత్త వెంకటసుబ్బారెడ్డి, దస్తగిరి,బసిరెడ్డి,రమణారెడ్డి, జయరాం,ఓబయ్య., గురప్ప ఎంపీటీసీ రవి. ప్రభుదాస్. పిచ్చయ్య,నాగలకుంట్ల సర్పంచ్ దస్తగిరి. చంద్రయ్య. గంగయ్య. జయరాం రెడ్డి. కొండారెడ్డి. రమణయ్య. రామలక్ష్మి రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా చవ్వాదుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలు

### అంధుల ఆశ్రమంలో అన్నదానం, కేక్ కటింగ్



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో శ్రీనివాస థియేటర్ వద్ద ఉన్న అంధుల ఆశ్రమంలో పులివెందుల యువ నాయకులు చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పులివెందల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,అంధులకు స్వీట్స్, భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మెన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప చేతుల మీదుగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్స్‌ను, భోజనాన్ని అంధులకు అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, స్నేహశీలి, మంచికి మారుపేరుగా, మహోన్నత వ్యక్తిత్వం గల మానవతామూర్తిగా, సేవాతత్పరుడిగా, ఎందరో నిరుపేదలు, అనాధలు, అభాగ్యులు, వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న మన అభిమాన నాయకుడు, చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా, ఆయన ఆ దేవుని చల్లని దీవెనలతో, పులివెందుల ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తు దుష్యంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రసూల్, వైయస్సార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, ఫైర్ రామకృష్ణ,కనక గంగాధర్, రాయుడు, సాక్షి శ్రీను, చెర్లోపల్లి శ్రీను, లక్ష్మిరెడ్డి, బాబు, గంగరాజు, భాస్కర్ రెడ్డి,విజయ్,ప్రశాంత్, భరత్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కట్టడికి పక్క ప్రాణాళిక

**నగర ప్రజలకు వాహనదారులకు తప్పనున్న ట్రాఫిక్ అవస్థలు**

**ఇక నుంచి నగరంలో ఆటోలకు డిజిటలైజేషన్ క్యూఆర్ కోడ్ అమలు**

**నగరంలో కొత్తగా మరో ఆరు కూడళ్లలో సిగ్నలైట్స్ ఏర్పాటు**

**కడప ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డి మార్పుకు శ్రీకారం**



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ హెూరెత్తుంది. మరీ సాయంత్ర వేళలో మరింతగా నగర రోడ్లన్నీ కిక్కరిస్తున్నాయి. పెరిగిన ట్రాఫిక్ సమస్యతో నగర ప్రజలతోపాటు, ద్విచక్ర వాహనదారులు పడరాని పాట్లు పడాల్సి వస్తుంది. నగరంలో ట్రాఫిక్ సమస్య మూలాన చాలా మంది తమ గమ్యస్థానాలకు అనుకున్న సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడు తున్నారు. ఇలాంటి సమస్య నగర ప్రజలకు నిత్యకృత్యంగా మారింది.

**పద్మవ్యూహాలను తలపించేలా...**

కడప నగరంలో పెరిగిన ట్రాఫిక్ సమస్యతో కూడళ్ళు పద్మవ్యూహాలను తలపిస్తు న్నాయి. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అనుకున్న స్థాయిలో సిబ్బంది లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి నూతనంగా వచ్చిన ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డి విన్నూత్న ఆలోచనలతో తనదైన శైలిని చాటుతున్నారు. నగరంలో ప్రయోగాత్మకంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పక్క ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. నగరంలోని కొన్ని ప్రధాన కూడళ్ళ వద్ద సిగ్నల్ లైట్స్ లేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రధాన సర్కిల్ వద్ద నాలుగు వైపుల నుండి ఒకేసారి వాహనాలు వస్తుదంతో ట్రాఫిక్ స్తంభించడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

**ప్రమాదాలకు చెక్...**

నగరంలో వాహనాలు ఎక్కువ కావడంతో వాటిని క్రమబద్దీకరించడంతోపాటు ఒక పద్దతిలో వెళ్లేందుకు, రద్దీ తగ్గించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు సీఐ సురేష్ రెడ్డి ఉపక్రమించారు. ఇందులో భాగంగా నగరంలో సంధ్య సర్కిల్, అప్సర సర్కిల్, వినాయక నగర్ సర్కిల్, కృష్ణ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్‌లలో 20 రోజుల్లోపు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. దీంతోపాటు ప్రయోగాత్మకంగా ఆటోలకు డిజిటలైజేషన్ క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలను చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో తిరుపతి, గుంటూరు జిల్లాలో అములులో ఉన్న ఈ పద్ధతిని కడప నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు , ఆటోలో ప్రయాణించేటప్పుడు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి సంబంధికులకు పంపిస్తే ఆ ఆటో జిపిఎస్ వారికి అనుసంధానం అవుతుంది. దీంతో వారు ఏ రూట్ లో వెళ్తున్నారు, వాటిల్లో ప్రయాణించే తమ వాళ్లు ఎక్కడున్నారనే విషయాన్ని సులభంతో తెలిసి పోతుంది. ఇలా చేయడం వల్ల సుక్షణిత ప్రయాణంతోపాటు మహిళలకు, చిన్నపిల్లలకు ఎలాంటి భయందోళనలు ఉండవు. అంతేకాకుండా ఏవైనా ఆటోలో సమస్యలు ఎదురైతే దగ్గరగా ఉన్న పోలీస్ స్టేషన్ నెంబర్ వారికి అందుబాటులో ఉంటుంది. దీంతో పోలీసులు వెంటనే వెంబడించి ఆటోను పట్టుకునేందుకు సలభతరం అవుతుంది. క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం వల్ల ఇకపై ఆటో ప్రయాణం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ప్రయాణం సులభతరం అవుతుంది.

**నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసమే...**



కడప నగరంలో ముందు ముందు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా కొన్ని సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నాం. ఇందులో భాగంగానే ప్రధాన కూడళ్లలో సిగ్నిల్ ఏర్పాటు చేయడం చేస్తున్నాము. వీటితోపాటు త్వరలో ఆటోలకు క్యూ ఆర్ కోడ్‌ను అమలు చేస్తున్నాం . దీని వల్ల ముఖ్యమంగా మహిళలు, చిన్న పిల్లల ప్రయాణం చాలా సుక్షక్షితంగా ఉంటుంది. ఎవరికి ఎలాంటి అందోళన లేకుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తూ అదిశగా అడుగులు వేస్తున్నాము.

– సురేష్‌రెడ్డి, ట్రాఫిక్ సర్కిల్ ఇనిస్పెక్టర్, కడప.

## బాధితురాలకు అందజేసిన చరవాణి

### హెూంగార్డును అభినందించిన సీఐ



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని పాత బస్టాండ్ వద్ద శుక్రవారం విద్యార్థిని బస్సులో సీట్ కోసం తన సెల్ ఫోన్ పెట్టిన వెంటనే గుర్తుతెలియని వ్యక్తి తీసుకుని వెళ్లిపోయాడని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో విద్యార్థిని ఫిర్యాదు చేయడంతో సీఐ చిన్న పెద్దయ్య స్పందించి వెంటనే పాత బస్టాండులో విధుల్లో ఉన్న హెూమ్ గార్డు కృపారావుకు సమాచారమిచ్చి అప్రమత్తం చేశారు. చోరీకి గురైన ఫోన్‌కు హెూమ్ గార్డు ఫోన్ చేసి వెంట అప్పగించాలని చెప్పడంతో ఆ వ్యక్తి సెల్ ఫోన్ తీసుకొచ్చి హెూంగార్డుకు అప్పచెప్పాడని సిఐ తెలిపారు. సి.ఐ చిన్న పెద్దయ్య, హెూంగార్డు చేతుల మీదుగా ఫోన్‌ను బాధితురాలికి అందచేశారు. విద్యార్థిని పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. చోరీకి గురైన చోరీకి గురైన ఫోను రికవరీ చేసిన హెూంగార్డు కృపారావుంను వన్ టౌన్ సిఐ చిన్న పెద్దయ్య ప్రత్యేకంగా అభినందించారు.

## టెక్నాలజీతో సమానంగా పోటి పడాలి

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీతో సమానంగా పోటి పడాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శుక్రవారం డ్రోన్ టెక్నాలజీ పై హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ ని ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్స్ డా.సందీప్, అఖిల్, అల్తాఫ్‌లు నిర్వహిస్తున్నారు. విధ్యార్థులకు ప్రాథమిక సుత్రాలు, హ్యాండ్స్ ఆన్ ప్రాక్టికల్స్ శిక్షణని అందిస్తున్నారు. అలాగే డైరెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వ్యవసాయం, సర్వైలెన్స్, విపత్తు నిర్వహణ, పరిశ్రమల్లో వినియోగించే విస్తృత అన్వయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డా.కొండారెడ్డి, ట్రిపుల్ ఐటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** విద్యుత్ మరమ్మతులలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడి కిరణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పట్టణ, మండల పరిధిలోని ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లి రోడ్డు, రాణి వనం, వినాయక నగర్, సుందరయ్య నగర్, ప్రొద్దుటూరు రోడ్డు, ఎస్టేట్, ఆర్టిపీపీ ఏరియా, పోట్లదుర్తి చిలమకూరు, గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## తొండూరు హైస్కూల్లో గ్రంథాలయం ఏర్పాటు




**తొండూరు మేజర్ న్యూస్:** బెంగుళూరుకి చెందిన BREAD CHILDREN SOCITY వారు సహకారంతో 650 పుస్తకాలు మరియు బీరువాతో సహా 1500 పుస్తకాలతో ఒక గ్రంధాలయాన్ని మండల విధ్యాశాఖధికారి భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి భారతి మాట్లాడుతూలోని పుస్తకాలను ప్రతి విద్యార్థి రోజు క్రమం తప్పకుండా చదివి తన జ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలకు విజ్ఞాన బండాగారాలని కావున విద్యార్థులు గ్రంథాలయాన్ని తగిన రీతిలో ఉపయోగించుకుని జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని బ్రెడ్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## రాష్ట్రముఖ్యమంత్రిని కలసిన బద్వేలు నియోజకవర్గ టీడీపి నేతలు



**కలసపాడు: మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మంగళగిరిలో టీడీపి పార్టీ కేంద్ర కార్యాలయంలో,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు,నారా చంద్ర బాబునాయుడు గారిని మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంనందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని బద్వేలు నియోజక వర్గంలోని కలసపాడు మండల టిడిపి నేత పామూరి బాలిరెడ్డి, బద్వేలు మండల నాయకుడు బీరం జయరామి రెడ్డి, కలిసి బద్వేలు నియోజకవర్గంలో టీడిపి పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. బద్వేల్ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి స్థానిక నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు మహిళా ప్రతినిధులను చైతన్య వంతులుగా తీర్చి పార్టీ అభ్యున్నతికి కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మా బద్వేలు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయడానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ సామర్థ్యాన్ని నిలబెట్టు కుంటామని వారు ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు ముఖ్య మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## జెండర్ పై గ్రామ సంఘం కమిటీలకు శిక్షణ



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండలంలోని వెలుగు కార్యాలయంలో వి.వో. సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో లింగ వివక్షత పై, మహిళల రక్షణ మరియు మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పెండ్లిమర్రి గ్రామంలో వెలుగు సిబ్బంది, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు ర్యాలీ నిర్వహించి జెండర్ పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు ఏ.పీ.ఎం. బాలస్వామి, సీ.సీలు లక్ష్మీదేవి, గోపాల్, గంగిరెడ్డి, నాగభూషణం మరియు రామ నాగయ్య మండల సమాఖ్య కోశాధికారి లక్ష్మి కేశవ అకౌంటెంట్ తులసి పాల్గొన్నారు.

# వైకాపాలో బగ్గుమన్న .. విభేదాలు

## కొత్త మేయర్‌కు తొలిరోజే వ్యతిరేకంగా ఫ్లెక్సీలు




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ మేయర్ గా ఎన్నికైన పాకా సురేష్‌కు తొలిరోజే చేదు అనుభవం ఎదురైంది. మేయర్ పాకాకు శుక్రవారం కడప నగరంలో వ్యతిరేకంగా అనేక సర్కిలలో కొందరు వ్యక్తులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కలకలం రేపారు. ఫ్లెక్సీలలో మేయర్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మన కడపకు ఇదేం కర్మ సిగ్గు సిగ్గు అంటూ ఫ్లెక్సీలలో రాతలు ఉన్నాయి. ప్రస్తుతం నగరంలో ఈ విషయంపై జోరుగా చర్చిం చుకుంటున్నారు. తన సొంత ఇంటి పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయా నికి గండి కొట్టారంటూ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో కార్పొరేటర్‌గా ఉండి రూ. 1, 26,000 వేల రూపాయలు ఇంటి పన్ను చెల్లించకుండా ఎగనామం పెట్టారని ఫ్లెక్సీలలో పెద్ద పెద్ద అక్షరాలతో ముద్రించారు. అయితే ఈ ఫ్లెక్సీల పై మేయర్ అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొల గించారు. అసలు ఫ్లెక్సీలు మేయర్ పాక సురేష్ పై వ్యతిరేకంగా ఎవరు, ఎందుకు ఏర్పాటు చేశారని వారు అనుచరులు ఆరా తీస్తున్నారు.

## ఘనంగా సిపి బ్రౌన్ వర్ధంతి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సిపి బ్రౌన్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్, తెలుగు భాషోద్ధారకుడని, తెలుగు వారైన జగన్, చంద్రబాబు తెలుగుభాష విధ్వంసకులు కావడం శోచనీయం అన్నారు. సిపి బ్రౌన్ చేసిన సేవలు ఎనలేనివని, ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అలాగే జీఓ 85 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, నాయకులు డా.సుబ్రమణ్యం, వెంకటేషు, బద్రీ, రాఘవయ్య, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపిన ప్రొద్దుటూరు టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు ప్రొద్దుటూరు టీడీపీ పట్టణ అధ్యక్షునిగా తనను ఎన్నుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సూచనలతో తనను టిడిపి పట్టణాధ్యక్షులు గా నియమించడం ఆనందకరమన్నారు. తన పదవికి 100 శాతం న్యాయం చేస్తూ పార్టీ బలోపేతానికి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని వివరించారు.

# కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం

### జగన్ అన్నను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం – కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక కనంకిందకొట్టల, మబ్బుచింతల పల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం మధ్యాహ్నం వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు కు వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి ఆద్వర్యం లో శ్రీకారం చుట్టింది.గ్రామస్థులతో కలిసి రచ్చబండ నిర్వహించి వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులతో కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టం గా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం అని,జగన్ అన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం అని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వచ్చేది మన ప్రభుత్వమేనని జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికలలో గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు ప్రజలకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలిగిన మీరు అర్ధరాత్రి ఫోన్ చేసినా సమస్యకు స్పందించి పరిష్కరిస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ రంగనాథము,శ్రీనివాసులు,రాజశేఖర్,వెంకట రమణ, శివ, సుబయ్య, లక్ష్మీశెట్టి, ఉమేష్, మాజీ సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు,పెద్ద పుల్లయ్య,మండల ఉపాధ్యక్షులు బొజ్జ శివశంకర్ రెడ్డి,మల్లారెడ్డి,వెంకట మహేశ్వర్ రెడ్డి,విజయ శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,వీరాంజనేయ రెడ్డి, భాస్కర్ రెడ్డి,లక్ష్మీ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, కడప జిల్లా యువజన విభాగ కార్య వర్గ సభ్యులు చల్లా సునీల్ కుమార్, బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఐటీ విభాగం సుభాష్ రెడ్డి,సోషల్ మీడియా సోహైల్, నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.

## మద్యం మత్తులో కాలువలో పడి వ్యక్తి మృతి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు టౌన్ లోని షేక్ పట్టణ దస్తగిరి 63 సం మద్యం మత్తులోతెలుగు గంగ కాలవలో పడి మృతి చెందాడు, వివరాల్లోకి వెళితే దస్తగిరి తెలుగు గంగ పిల్ల కాలువ వెనుక వైపున ఇల్లు తీసుకొని ఉండేవాడని మద్యానికి బానిసై ఇటీవల మూడు దినముల నుంచి ఇంటికి రాలేదని వారి ఇంటి పక్కన వారు తెలపగా చుట్టుపక్కల వెతకగా అతను మద్యం మత్తులో కాలువలో జారిపడి చనిపోయినట్లు తెలిసింది మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె అందరికీ వివాహము అయిందని ఒంటరిగా హమాలి పని చేసుకుంటూ బ్రతుకుతుండేవాడని తెలిసింది దీనిపై కలసపాడు ఎస్సై సుభాన్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు

## నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో కలసపాడు ప్రజా పరిషత్ కార్యాలయం నం దు నేడు శనివారం ఉదయం 10.30 గం టలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పా టు చేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సమా వేశం మండల ప్రజా పరిషత్ సభభావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన జరుగును, మండల సర్వసభ్య సమావేశం నకు మండలము లోని ప్రభుత్వ అధికారులు మరియు 13 గ్రామ పంచ యాతీల కార్యదర్శులు ప్రజా ప్రతి నిధులు 13 గ్రామ పంచాయతీల ఎంపీ టీసీలు సర్పంచులు కోఆప్షన్ మేంబర్, మరియు ప్రభుత్వ అన్ని శాఖలకు సంబందించిన అధి కారులు తమశాఖకు సంబందించిన వివరాలు రికా ర్డులతో తప్పక హాజరుకావల సినదిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కోరడమైనది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.

## లింగాల గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని గుణకణపల్లి మరియు రామన్నతులవవల్లి గ్రామాలలో బుధవారం గ్రామ కమిటీలు నిర్వహించారు. ఈ గ్రామ కమిటీలకు కన్వీనర్ బాబుల్ రెడ్డి, మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు కడప ఎంపీ అవినాష్ రెడ్డి సూచనల మేరకు ఈ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగినదని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్సిపి కార్యకర్తకు నాయకులకు మరియు గ్రామ కమిటీలకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేద్దాం మన వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకుందాం కష్టపడి పార్టీకి పనిచేసిన వారికీ తగిన ప్రాధాన్యత ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని మన నాయకులు అవినాష్ రెడ్డి పదేపదే అంటున్నారు.కావున ప్రతి ఒక్కరము కష్టపడి పని చేసి మళ్లీ మాజీ సీఎం కాదు కాదు నెక్స్ట్ సీఎం మన నాయకుడైన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరియు వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించుకొని మన సత్తా చాటుదాం కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించుదాం అని ఆయన అన్నారు. అలాగే ఈ గ్రామ కమిటీలు మరియు ఈ బూత్ కమిటీలు వైఎస్ఆర్సిపి పార్టీకి పట్టుకొమ్మలని ఈ కమిటీల ద్వారానే వచ్చే ఎలక్షన్లలో మనం మన పార్టీని విజయం సాధించేలా చేస్తుందని ఆయన అన్నారు. బూత్ కమిటీ కన్వీనర్ నాగేంద్ర నాథ రెడ్డి, మాట్లాడుతూ ఈ కమిటీలు పార్టీ అధ్యక్షులు మరియు నాయకుల మార్గదర్శకత్వంలో ఉంటుందని మరియు స్థానిక స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తాయి. ఈ కార్యక్రమంలో లింగాల మండలం నాయకులు అలాలపాటు మనోహర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సిగ్నల్ విండో శ్రీనివాస్ రెడ్డి, రవి, మహిళలు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జోయాలుక్కాస్ లో ప్రారంభించిన బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో

**డిసెంబర్ 12 నుండి 28 వరకు**



**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జోయలుకాస్ షోరూమ్‌లో శుక్రవారం బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ను ప్రారంభించారు. ఈనెల 12వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఈ డైమండ్ జ్యువెలరీ షో ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కడప నగర వాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రదర్శనలో వజ్రాల ఆభరణాలలో హస్తకళ, చక్కదనం, ఆవిష్కరణల మరపురాని కలకు వేదికయింది. విలాసవంతమైన వివాహ సెట్ల నుండి ఆధునిక, దైనందిన మెరుపుల వరక సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే డిజైన్లు అందుబాటులోకి తెచ్చారు . ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకమైన సృష్టి, ఇ ప్రదర్శన పరిమిత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జోయాలుక్కాస్ మాట్లాడుతూ: "బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల ఆభరణాల శాశ్వత ఆకర్షణకు, డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మనకున్న మక్కువకు చిహ్నామని పేర్కొన్నారు. మా ప్రయాణంలో కడపకు ప్రత్యేక స్థానం ఉండడమే గాక. పండుగ సీజన్‌లో నిర్వహించే ఈ ప్రదర్శన, అందం, వ్యక్తిత్వం, నైపుణ్యాన్ని ఉత్తమంగా ప్రతిబింబించే డిజైన్‌లను కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శన కాలంలో రూ. 1 లక్ష అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలను కొనుగోలు చేసే వినియోగదారులు ప్రతి కొనుగోలుతో ఉచిత బంగారు నాణెం అందుకోవచ్చు అన్నారు.

# గ్రామ కమిటీల ద్వారానే పార్టీ బలోపేతం



**పులివెందుల మేజర్‌న్యూస్:** గ్రామ కమిటీల ద్వారానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపితం చేసేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 17 వార్డులో రంగాపురం మధు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసే విధంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరిగింది అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడుల పనిచేసి వైఎస ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసేందుకు అరిష్టాలను సూచనలు సలహాలు పాటించాలన్నారు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను నిర్వహిస్తున్నామన్నారు కార్యక్రమంలో మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ చిన్నప్ప కౌన్సిలర్ కిషోర్ వైస్ చైర్మన్ హాఫీజ్ వైఎస్ఆర్సిపి నాయకులు రసూలు కనక చంద్రమౌళి బాబు రాజేశ్వరి. సంపత్తు రాజశేఖర్ బ్యాటరీ ప్రసాద్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కమిటీలే అస్త్రం

## వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి.శశికాంత్ రెడ్డి



**తొండూరు మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ వేగం పెంచుకుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనలతో గ్రామ గ్రామాన పార్టీ కమిటీలు ఏర్పాటులో చురుకుదనం కనబడుతోంది.డివి. శశికాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం అగడురు. ఊడవగండ్ల గ్రామాల్లో కొత్త గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు తొండూరు మండల వైసీపీ కన్వీనర్లు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహభరితం చేశారు. గ్రామ స్థాయిలోనే పార్టీ శక్తిని పెంచడం, ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని చేరవేయడం, ప్రతి ఇంటికీ పార్టీ ఆదర్శాలు పరిచయం చేయడం ఈ కమిటీల ప్రధాన లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి తెలిపారు. గ్రామ కమిటీలు ఏర్పాటుతో వైసీపీ గ్రామాల్లో మరోసారి బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నట్లు పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో వై.సి.పి. నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.

# ఆదివారం జరిగే 2కె రన్‌ను జయప్రదం చేయాలి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో జరిగే గ్రీన్ హార్ట్‌ఫుల్ నెస్ 2 కె రన్‌ను ప్రజలు, అన్ని కళాశాలల యువకులు పాల్గొని జయప్రదం చేయాలని రోటరీ క్లబ్ సభ్యులు, శ్రీరామచంద్ర మిషన్ (హార్ట్‌ఫుల్‌నెస్) సభ్యులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు ఈ విషయమై పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రోటరీ క్లబ్, రోటరీ ఐ హాస్పిటల్, ప్రొద్దుటూరు మిడ్‌టౌన్ రోటరీ క్లబ్, శ్రీరామచంద్ర మిషన్ (హార్ట్‌ఫుల్ నెస్) సంయుక్త ఆధ్వర్యంలో ఈ రన్ జరుగుతోందని ప్రొద్దుటూరు మున్సిపల్ ఆఫీస్ నుంచి ప్రారంభమై, టీ.బీ. రోడ్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు సాగుతుందని, ఉదయం 6:30 గంటలకు రన్ ప్రారంభం అవుతుందని, పాల్గొనే వారికి అల్పాహారం కూడా ఏర్పాటు చేశామని వివరించారు. ఆన్లైన్ నమోదు కోసం ప్రత్యేకంగా లింక్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యావరణ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఈ రన్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్ సి రాజశేఖర్, మిడ్ టౌన్ రోటరీ ప్రెసిడెంట్ ఉట్టి తిరుపతయ్య, మిడ్ టౌన్ రోటరీ సెక్రెటరీ బివి రాజు, రోటరీ ఐ హాస్పిటల్ ప్రెసిడెంట్ బాల సూర్యరావు, హార్ట్ ఫుల్ నెస్ వర్కింగ్ మెంబర్ పి సత్యప్రసాద్, హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్ కే అన్నపూర్ణ పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## సీఐ దస్తగిరి



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు.శుక్రవారం పోలీస్ కళా జాగృతి బృందంచే, మాదక ద్రవ్యాల ద్వారా జరిగే అనర్థాలపై 'ఓ యువత మేలుకో' అనే నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముద్దనూరు సిఐ దస్తగిరి మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు అలవాటు పడకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. అలాగే ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడిన,అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్ష గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే, తమకు తెలియజేయాలన్నారు. మత్తు పదార్థాల వాడకం ద్వారా జరిగే అనర్థాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఏఎస్ఐ విద్యార్థులకు సూచనలను ఇవ్వడం జరిగిందని ముద్దనూరు సిఐ దస్తగిరి వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను విశేషంగా అలరించిందని తెలిపారు.

# జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.వి. రమణారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవోగా మూలే వెంకటరమణారెడ్డి బాధ్యతలు చేపట్టారు. రమణారెడ్డి ఖాజీపేటలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ పదోన్నతి మీద దువ్వూరు డిప్యూటీఎంపీడీవో గా బాధితులు చేపట్టారు. గ్రామ వార్డు సచివాలయంలో ఇబ్బందితో సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంపీడీవో సుబ్బారెడ్డిని, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిని ఆయన కలిశారు.

# విద్యా సదస్సును జయప్రదం చేయండి

## ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఎస్‌టియు ఆధ్వర్యంలో ఆదివారం కడపలోని జడ్పీ కార్యాలయం ఆవరణలో జరిగే విద్యాసదస్సును జయప్రదం చేయాలని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కె.పుల్లయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం సంస్కరణ ల ప్రభావం అనే అంశం పై నిర్వహించబోవు విద్యా సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేసి ఆహ్వానించారు. కడప నగరంలోని మహావీర్ సర్కిల్ నుండి సంధ్యసర్కిల్ మీదుగా జిల్లా పరిషత్తు వరకు భారీగా ర్యాలీ నిర్వహించటం జరుగుతుంది అన్నారు. కావున ఆదివారం ఉదయం 9 గంటల కల్లా ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ వద్దకు చేరుకోవాలని తెలియజేశారు.

# 18,19 తేదీలలో వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వై.వి.యూ ఇంటర్ కాలేజీయేట్ పోటీలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 18, 19 తేదీలలో వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వై.వి.యూ ఇంటర్ కాలేజీయేట్ పోటీలు నిర్వహిస్తున్నామని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జయచంద్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.యోగి వేమన యూనివర్సిటీ వార్షిక కాలేజీయేట్ ఫేజ్ 2 లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, ఖో ఖో మరియు చెస్ పోటీలను విద్యార్థినీ విద్యార్థులకు డిసెంబర్ 18,19 తేదీలలో ప్రొద్దుటూరు లోని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు 18 వ తేదీ ఉదయం 8 గంటలకు వై. యస్. ఆర్ ఇంజనీరింగ్ కలాశాల యందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, నమోదు సమయంలో విద్యార్థులు తమ కాలేజీకి సంబందించిన స్టడీ సర్టిఫికటే మరియు యస్. యస్. సి. మార్క్స్ మేమోను వారి కళాశాల ప్రిన్సిపల్ తో అటెస్టెడ్ చేయించుకొని నమోదు సమయంలో అక్కడ అధికారులకు అందజేయాలని తెలియజేశారు. పై పోటీలలో గెలుపొందిన కళాశాలల జట్లకు యోగి వేమన యూనివర్సిటీ వారు మొదటి బహుమతిగా 5000/- లతో పాటు ప్రశంషా పత్రం, మొమేంటో, ద్వితీయ బహుమతి గా 3000/- లతో పాటు ప్రశంషా పత్రం, మొమేంటో అందజేస్తారని వివ5. అలాగే పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు భోజన, వసతి ఏర్పాటు చేశామని తెలిపారు.

# స్మశాన వాటికల్లో పిచ్చి మొక్కలు తొలగింపు

## టిడిపి నేత మోండోడు గౌస్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీ పరిధిలోని మదీనాపురం మసీదు వద్ద ముస్లిం స్మశానంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించినట్లు టిడిపి నేత మోండోడు గౌస్ అన్నారు. శుక్రవారం తన సొంత ఖర్చులతో జేసిబి ద్వారా పిచ్చి మొక్కలు తొలగించి, పరిశుభ్రత చేశారు. దీంతో ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె.జిలాన్, బాబా, మహమ్మద్, ఇస్మాయిల్, మెకానిక్ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్డ్స్ రాష్ట్ర డైరెక్టర్ సన్నీ జన్మదిన వేడుకలు



కలసపాడు మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లోని పలు జిల్లాలతో పాటు కడప జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన నిరుపేద విద్యార్థులకు బాలబాట కార్యక్రమం ద్వారా సామాజిక ఆర్థిక విద్య సంక్షేమ కార్యక్రమాల ద్వారా బాలబాట రాష్ట్ర డైరెక్టర్ సన్నీ కి కడప జిల్లాలో చేపట్టిన బాలబాట కార్యక్రమంలో ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో కడప జిల్లా బాలబాట రీజనల్ కోఆర్డినేటర్ ఓసూరి రాజు ఆధ్వర్యంలో బాలబాట కార్యకర్తల తో గ్రామీణ ప్రాంతాల యువతకు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉండే కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఆసక్తితో గ్రామీణ ప్రాంతాల ప్రజలను చైతన్యవంతం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు, బాలబాట స్టేట్ డైరెక్టర్ సన్నీ కృషి మరువలేనిదని ఆయన పుట్టినరోజు సందర్భంగా వాడవాడలా డైరెక్టర్ సన్నీకి జన్మదిన శుభాకాంక్షలు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు రీజనల్ కోఆర్డినేటర్ ఓసూరి రాజు, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఒద్దెపోగు యోహాను,సన్నీ చేస్తున్న సేవలు మరువలేని వని ఆయనకు దైవ ఆశీస్సులు మెండుగా నిండు నూరేళ్ళ ఆయుష్షు ను దేవుడి దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంతోషంగా స్వీట్లు పంపిణీ చేశారు పలువురు ప్రతినిధులు కార్య కర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
13 డిసెంబర్ 2025

# వీఆర్ఏలను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ పేస్కేల్ ఇవ్వాలి..!

**ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ ఏ)ల ను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే స్కేల్" వెంటనే ఇవ్వాలని ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఖాతరు చేయకపోవడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడ నగరం మంగళగిరి లోని సిసిఎల్ఏ. చీఫ్ కమిషర్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బద్వేలు తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ వెల్ఫేర్ %ఉ%సర్వీస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు రాగే గురవయ్య అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు... అనంతరం కరపత్రాలు విడుదల చేశారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్. చైన్ మెన్. ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30% నుండి 70% వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 8 సంవత్సరాలుగా 8వేల రూపాయల వేతనంలో పెంపుదల లేదని కేవలం 10.500 రూపాయలు వేతనంతో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16వ తేదీ మంగళగిరి లోని సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తాహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం ఉపాధ్యక్షులు చిట్టి నాగరాణి, మండల ప్రధాన కార్యదర్శి మేడేపల్లి రాజేష్ కుమార్. తంబకూరి ప్రియాంక జెర్రిపోతు లావణ్య దవనం పుల్లమ్మ ఉబ్బరపు ఎల్లమ్మ,కలకట్ల చెన్నమ్మ, సగిలి సుభద్ర, మానం సావిత్రి, బత్తెన వెంకటరమణ. గూడూరు గుర్రప్ప మద్దెల సుబ్బయ్య గానుగ పెంట సుబ్బరాయుడు గానుగపెంట వెంకటసుబ్బయ్య,ఇమ్మడి నాగేంద్ర తదితరులు, పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం జిల్లాకార్యవర్గ సభ్యులుగా బొమ్ము లక్ష్మి పుల్లారెడ్డి, జి.వెంకట సుబ్బారెడ్డి

**వేంపల్లె మండల అధ్యక్షులుగా బి. వీర భైరవరెడ్డి - ఏబిఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి - జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బొమ్ము లక్ష్మిపుల్లారెడ్డి, జి. వీర భైరవరెడ్డి లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ఏబి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి లు శుక్రవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ వైఎస్ ఆర్ కడప జిల్లా ఉపాధ్యక్షులుగా పులివెందుల నియోజకవర్గము వేంపల్లి మండలం,కొత్తలూరు గ్రామానికి చెందిన బి. వీర భైరవరెడ్డి వేంపల్లె మండల అధ్యక్షులు గా,దువ్వూరు మండలం చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన బొమ్ము లక్ష్మి పుల్లారెడ్డి, కాజీపేట మండలం, మూలవారిపల్లె గ్రామానికి చెందిన జి. వెంకట సుబ్బారెడ్డి లను జిల్లా కార్యవర్గ సభ్యులు గా నియామకం జరిగినట్లు తెలిపారు. పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అనివారు తెలిపారు.

# కలసపాడు మండలంలో టిడిపికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం

**ముఖ్యమంత్రిని కలసిన కలసపాడు మండల యువ నాయకులు**



**కలసపాడు: మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు రాష్ట్ర రాజధాని మంగళగిరిలో కేంద్ర కార్యాలయంలో శుక్రవారం కలసపాడు మండలం తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. కలసపాడు పార్టీ పరిస్థితిని వివరించడం జరిగింది. కొంతమంది నాయకులు వైయస్సార్సీపి నాయకులతో రియల్ ఎస్టేట్,వ్యాపారాలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతూ తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని అధినేతకు ఆధారాలతో సహా వివరించడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశంపార్టీలో ఉన్న కొంతమంది ఇతర పార్టీల నాయకులతో మిలాకత్ అవుతూ పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న పలు విషయాలను ముఖ్య మంత్రి వర్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో కలసపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దిగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు యువత పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి పలు విషయాలను వివరించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడి తండ్రి మృతి

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పెండ్లిమర్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, తండ్రి షేక్ రాజుపాలెం ఫక్రుద్దీన్ అనారోగ్యాల కారణాలతో మృతి చెందారు.ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి బాలం. సుబ్బరాయుడు. మృతదేహాన్ని సందర్శించారు. షేక్ మహబూబ్ బాషా కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు అనంతరం వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రభాకుల వెంకట రామంజనేయులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని, అధిక కట్నం కోసం భార్యపై దాడి చేసిన కేసులో కడప అదనపు సహాయ సెషన్స్ జడ్జి కోర్టు శుక్రవారం కీలక తీర్పు ఇచ్చింది. చింతకొమ్మదిన్నె మండలం, అంగడి వీధి, ప్రొఫెసర్ కాలనీ%-%సీఎంఆర్ పల్లె గ్రామానికి చెందిన ప్రభాకుల వెంకట రామంజనేయులు (43) కు కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధించింది.సమాచారం ప్రకారం రెండు సంవత్సరాల క్రితం ప్రభాకుల లలిత ఏ నాగమణితో వివాహం అయిన రామంజనేయులు మద్యానికి బానిసై, మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో భార్యపై అధిక కట్నం కోసం శారీరకంగా, మానసికంగా హింసించడం ప్రారంభించినట్లు పిర్యాదులో వెల్లడైంది. ఈ నేపథ్యంలో 2022 అక్టోబర్ 12న మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో భార్య ను రొకలిబండతో తలపై దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందింది. అనంతరం బాధితురాలు పిర్యాదు చేయగా, చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు IPC సెక్షన్లు 324, 307, 498(A) కింద కేసు నమోదు చేసి 2022 అక్టోబర్ 15న నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సమయంలో చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ సీఐ బి. బాలమద్దిలేటి, కోర్టు కానిస్టేబుల్ పుల్లయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరులు సాక్షులను సమయానికి హాజరు పరచడంలో కీలక పాత్ర పోషించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీనివాసులు వాదనలు వినిపించారు. సాక్ష్యాలు, ఆధారాల ఆధారంగా నిందితుడిపై నేరారోపణలు రుజువైనందున, న్యాయమూర్తి జి. సి. ఆసిఫా సుల్తాన నిందితుడికి శిక్షలు విధిస్తూ తీర్పు వెలువరించారు.

# తగ్గుతున్న చంద్రబాబు గ్రాఫ్ మళ్లీ పెరగనున్న జగన్ గ్రాఫ్

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రాఫ్ తగ్గుతున్నదని, మళ్లీ జగన్ గ్రాఫ్ పెరగతున్నదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు లో ఐదు మంది కార్పోరేటర్లు టిడిపిని వీడి వైసీపీలో చేరడం రానున్న సార్వత్రిక ఎన్నికలలో కూటమి పతనానికి బీజం పడిందన్నారు. కడప మేయర్ సురేష్ బాబును కక్ష్యపూరితంగా పదవీచిత్తుని చేయడంతో పాటు గతంలో 3 సమావేశాలకు హాజరు కాలేదనే సాకుతో ముద్దనూరు ఎంపిపిని అధికార కూటమి నాయకులు తొలగించగా, గురువారం ఎన్నికల కమిషన్ ఎన్నికలకు పిలుపునివ్వడం తో ఉప ఎన్నిక జరిగిందని, ఈ నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణ, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ షెల్కే ఆధ్వర్యంలో పోలీసుల గట్టి బందోబస్తు నేపథ్యంలో అధికార పార్టీ వారికి సరైన మెజారిటీ లేని కారణంగా, దౌర్జన్యం చేసే పరిస్థితి లేని కారణంగా వారు ఎన్నికలకు రాలేదని, దీంతో వైసీపీ అభ్యర్థులు రెండు చోట్ల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుపొందారని వివరించారు. ఇది ప్రజాస్వామ్య విజయం అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రతిపక్షంలో కూడా విజయాలు సాధించడంతో పాటు, ప్రజా ఉద్యమాలలో, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో జిల్లాలో ముందంజలో వుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అధికారులకు, వైసీపీ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, గరిశపాటి లక్ష్మిదేవి, నూకా నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, నాయకులు రాయపురెడ్డి, నాయకురాళ్లు గజ్జల కళావతి, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# అంబకపల్లి అయ్యప్ప మహా పాదయాత్రకు వైఎస్ జగన్ సంఘీభావం



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులు రెడ్డి స్వామి వారి బృందం తెలంగాణ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో నవంబర్ 19వ తేదీన ప్రారంభమైన అయ్యప్ప మహా పాదయాత్ర మొదలుపెట్టారు. గురు స్వామి బండి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పాదయా త్ర 34 రోజులు పాటు కొనసాగు తుందని ఆయన అన్నారు. ఈ పాదయాత్ర చేపట్టి 25 రోజులు కొనసాగించాము ఇంకా తొమ్మిది రోజులు పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని ఆయన అన్నారు. అలాగే ఈ మహా పాదయాత్ర స్వాములకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అయ్యప్ప మహా పాదయాత్ర చేపట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి గురుస్వామికి ఫోన్ ద్వారా మహా పాద యాత్ర విశేషాలు, యోగ క్షేమాలు కనుక్కున్నారు. అయ్యప్ప మహా పాద యాత్ర విజయవంతంగా సాగి శబరిమలై చేరుకోవడంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి బండి శ్రీనివాసులరెడ్డి స్వామికి అభినందనలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కామసముద్రం గ్రామానికి చెందిన చంద్రబాబు రెడ్డి, అంబకపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి వారి బృందం ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ జేఏసీ ఔట్‌సోర్సింగ్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా బీ. వరపుత్ర

కడప రిమ్స్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ జేఏసీ ఔట్‌సోర్సింగ్ ఆప్కోస్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా బీ.వరపుత్ర ఎన్నికైన సందర్భంగా వైఎస్సార్ జిల్లా పరిధిలో నిర్వహించిన రెండవ శనివారం గ్రీవెన్స్ ఉంటుంది సమస్యలపై తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, రెండు నెలలుగా వేతనాలు ఆలస్యమవడం,ఉద్యోగ భద్రత లోపాలు పని పరిస్థితుల్లో ఉన్న ఇబ్బందులు వంటి కీలక అంశాలను వివరంగా చర్చించారు.ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం అధికారుల తక్షణ చర్యలను కోరుతూ వరపుత్ర విజ్ఞప్తి చేశారు.సమస్యలు పరిష్కార దిశగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని అధికార వర్గాలు హామీ ఇచ్చినట్లు సమాచారం.

## ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అక్కడి గృహాలను పరిశీలించి దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం జరిగినది. యం.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా కల్పిస్తూ, డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, వారు అన్నారు.ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్:ఖాజా మౌనిద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని, వాడని వస్తులను కుండలు, ప్లాస్టిక్ సామానులు, డబ్బాలు వంటి వస్తువులను ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో లింగాల వైద్యాకారి డాక్టర్: ప్రసన్న కుమార్, డాక్టర్: గౌతమి. పి.హెచ్.ఎన్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

## అభాగ్యుల కోసం ఆదుకుంటున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థకు దుప్పట్లు పంపిణీ..!

**రితేష్ రెడ్డి యువసేన తరపున మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు అందజేత**

**రితేష్ రెడ్డి యువసేన అధ్యక్షుడు గోడి వినోద్ కుమార్ రెడ్డి**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రోడ్ల మీద అనాధలై ఉన్న అభాగ్యుల కోసం నేను ఉండా ను అంటూ ఆశ్రయం కల్పిస్తూ ఆదుకుంటున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థకు తమ వంతు బాధ్యతగా రితేష్ రెడ్డి యువసేన అధ్యక్షుడు గోడి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా బద్వేలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లను అందచేశారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా అనాథలకు, పేదలకు వినోద్ కుమార్ రెడ్డి చేస్తున్నసేవలుఅభినందనీయమన్నారు. సామాజిక సేవ ద్వారా నిజమైన అభిమానం చాటుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. నేటి యువత సమాజ సేవ లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో తమ సేవలను మరింతగా విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, రితేష్ రెడ్డి యువసేన సభ్యులు వల్లూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆదిబోయిన మనోజ్



కుమార్, పోకల వెంగరాయుడు, చిలమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## అశ్వ వాహనంపై ఊరేగిన అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మనుమరాలు శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురు పూజ మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారు అశ్వ వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు సుప్రభాత సేవలతో ఈ ఉత్సవాలు మొదలయ్యాయి. రాత్రికి హంస వాహనంపై భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులు ఈశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను ఈవో జగన్మోహన్ రెడ్డి వీర శివకుమార్ స్వామి పరివేక్షించారు.

## శ్రీకృష్ణ దేవాలయంలో భాగవత సప్తహ ముగింపు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ దేవాలయంలో చివరి రోజైన గురువారం భాగవత సప్తాహ ముగింపు కార్యక్రమంలో పులివెందుల మువిన్సిపాలిటీ వేలమవారి పల్లె గ్రామానికి చెందిన బి.మల్లికార్జున కవితల కుమారుడు వెంకటప్ప పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఆరు సంవత్సరాల హృషికేష్ అనే విద్యార్థి భాగవతంలోని 15 పద్యాలు అలాగే భగవద్గీతలోని భక్తి యోగంలోని పది శ్లోకాలు చెప్పడం జరిగింది. ఈ విద్యార్థి ఒకటవ తరగతికె తెలుగు మరియు హిందీ చదవడం వ్రాయడం వచ్చునని తల్లిదండ్రులు తెలిపారు. ఈ విద్యార్థికి ఆంజనేయ స్వామి దండకం, శ్రీ రుద్రం నమకం చమకం, మహిషాసుర మర్దిని సోత్రం, ఆదిత్య హృదయం, ఇంకా పలు సూక్తాలు , స్తోత్రాలు, శ్లోకాలు వస్తాయని తల్లిదండ్రులు తెలిపారు. ఈ భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమంలో పెద్దలు అందరూ కలిసి విద్యార్థికి సన్మానం చేసి ఆశీస్సులు తెలియజేశారు.

## స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని బూత్ లెవెల్ అబ్జర్వర్ మైసూరా రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల కాశినాయన మండలంలో బూతు లెవెల్ అబ్జర్వర్ గా ఆయన నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కాసినాయన పోరుమామిళ్ల మండలాల్లో ఉన్నటువంటి బూత్ కన్వీనర్లతో గ్రామ కమిటీ అధ్యక్షులను అదేవిధంగా కార్యకర్తలను కలిసి అక్కడ ఉన్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ రితిష్ రెడ్డి కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు సూచించారు

## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక పెన్నానది తీరాన వున్న అయ్యప్పస్వామి దేవస్థానం లో గత నెల 30వ తేదీ ఆదివారం లక్షార్చన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి పట్టణ పురవీధులలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాలు, దేవతా మూర్తుల వేషధారణలతో ఈ కార్యక్రమం సాగింది. మహిళలు దీపాలు మోస్తూ గ్రామోత్సవం వెంట నడిచారు. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డిఎస్పి పూతి భావమ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలి

**- రెండవ పంటగా వరిని సాగు చేయవద్దు -ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి**

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాబోయే వేసవి కాలంలో దృష్టి పట్టుకొని త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని మండల ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో బీపీ, షుగర్ పరీక్షలు తరచూ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కేసీ కెనాల్ సాగునీటిపై అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని, ఇప్పటికే రెండవ పంట వరి సాగు కోసం రైతులు నారుమళ్లు వేసుకుంటున్నారని కేసీ కెనాల్ ఏఈ గురుమోహన్ రెడ్డి కి సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకూ ఆరుతడి పంటలకు మాత్రమే నీరు వస్తుందని దీనిపై రైతులకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ గురువిరెడ్డి తెలిపారు. వ్యవసాయాధికారి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో దువ్వూరు, యర్రబల్లె గ్రామాలలో వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో కొనుగోలు కూడా చేస్తారని ఏవో తెలిపారు. వైద్యాధికారిణి డాక్టర్ హేమలత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, కళావతి, ఉపాధిహామీ ఏపీవో లక్ష్మీనారాయణ, వెలుగు సిసి అమర్నాథ్ రెడ్డి, హర్టికల్చర్ అధికారి రామకృష్ణ, ఎంఈఓ



కార్యాల సిబ్బంది ఖదీర్ తదితరలు వారి శాఖలకు సంబంధించిన విషయాలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గురువిరెడ్డి, మండల ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి, తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి, మండల ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి గోసుల వీరారెడ్డి, జిఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమ ణారెడ్డి, ఆయా పంచాయతీల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.